వైద్య శిబిరానికి విశేష స్పందన

పరీక్షలు చేస్తున్న వైద్యులు

వనస్థలిపురం, డిసెంబర్ 9 : మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైదేహినగర్‌లోని శ్రీ ఉమారామలింగేశ్వర దేవస్థానం ప్రాంగణంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ముద్దగౌని సతీశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నది తమ ఆకాంక్ష అన్నారు. ఇప్పటి వరకు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను చేపట్టామని, ఆరోగ్య సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తామన్నారు. వైద్య శిబిరానికి సహకరించిన నీలాద్రి హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు, భక్త సమాజం సభ్యులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో సత్తా చాటిన చిన్నారులు

ఇటీవల మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో నాగార్జున్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఆర్.శాన్వి, ఎల్ ప్రణవ్ పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాధించారు. చిన్నారి శాన్వి 8, 9 సంవత్సరాల విభాగాల్లో ఆడి కాంస్యం, స్వర్ణ పతకం సాధించింది. 12, 13 సంవత్సరాల విభాగంలో ఆడిన ప్రణవ్ కాంస్యం, స్వర్ణం గెలుచుకున్నారు. ఈ సందర్భంగా హస్తినాపురంలోని నాగార్జున స్కూల్‌లో వారికి అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యాసంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడా, సాంస్కృతిక రంగాల్లో కూడా చిన్నారులను ప్రోత్సహించాలన్నారు. చిన్నతనంలోనే అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించడం అభినందనీయమన్నారు. చిన్నారులకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల వైస్ చైర్‌పర్సన్ రజినీ విఠల్‌రెడ్డి, అకాడమిక్ డీన్ రాజశేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ రావు, కరాటే కోచ్‌లు రాజా నాయక్, ఈశ్వర్ నాయక్, కిశోర్ పాల్గొన్నారు.

–వనస్థలిపురం, డిసెంబర్ 9 :

బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి

బ్రాహ్మణ మహా సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరిస్తున్న సంఘం ప్రతినిధులు

ఆర్కేపురం, డిసెంబర్ 9 : బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం, ప్రగతి కోసమే నిర్వహించనున్న బ్రాహ్మణ మహా సమ్మేళనానికి బ్రాహ్మణులందరిని ఆహ్వానిస్తున్నామని అసోసియేషన్ అధ్యక్షుడు బీఆర్‌వీ సుశీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ తెలిపారు. సోమవారం కొత్తపేటలోని ఏబీ6 కార్యాలయంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ్స్ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ మహా సమ్మేళనాన్ని ఈ నెల 15న అబిడ్స్‌లోని రాఘవరతన్న టవర్స్‌లో ఉన్న మైనింగ్స్ అసోసియేషన్ హాల్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 29న రవీంద్రభారతి వేదికగా మహా సమ్మేళనం కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రధానంగా రాష్ట్రంలో బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించడంతో పాటు ప్రగతి పథంపైపు నడిపించే ఉద్దేశంతోనే మన ప్రభుత్వం , మన ప్రగతి పేరుతో బ్రాహ్మణ మహా సమ్మేళనం ఏర్పాటు చేశామని తెలిపారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా, మార్గదర్శకులుగా ఉన్న తెలంగాణ ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆలోచనలు, సలహాల పర్యవేక్షణలో ఈ మహా సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ధూప దీపనైవేద్య పథకం సంఘం అధ్యక్షుడు వాసుదేవశర్మ, సంఘం నాయకులు పోచంపల్లి రమణరావు, కోశాధికారి విద్యావతి, ఆహ్వాన కమిటీ కన్వీనర్ రాంచందర్‌రావు, విష్ణుదాస్ శ్రీకాంత్, డా.ప్రియదర్శిని, వేదాంతం పవన్ కుమార్, పెండ్యాల వైద్యనాథ్‌రావు, భానుశర్మ, మధుసూదన్‌రావు, వాణి పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు అద్దాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు

హయత్‌నగర్, డిసెంబర్ 9 : ఆర్టీసీ బస్సు డ్రైవర్ పై దుర్భాషలాడుతూ బస్సు అద్దాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు నమోదైన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఆర్టీసీ హయత్‌నగర్ డిపో–2కు చెందిన బస్సు నం.ఏపీ 29జెడ్5462 ఉదయం 9.15 గంటలకు బాచారం నుంచి అప్జల్‌గంజ్‌కు బయలుదేరింది. మార్గమధ్యలో హయత్‌నగర్ బస్టాండ్ వరకు బస్సు రాగానే ఎదురుగా నిలబడిన నితీశ్‌రెడ్డి బస్సు డ్రైవర్ భీమ్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో గొడవపడి దుర్భాషలాడుతూ కుంట్లూరులో బస్సును ఎందుకు ఆపకుండా వచ్చినావు అంటూ వెంట తెచ్చుకున్న కర్రతో బస్సు అద్దాన్ని ధ్వంసం చేశాడు. డ్రైవర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

సమావేశంలో మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా సీపీఎం కార్యదర్శి కడిగాల భాస్కర్

మన్సూరాబాద్, డిసెంబర్ 9: ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రంగారెడ్డి జిల్లా సీపీఎం కార్యదర్శి కడిగాల భాస్కర్ విమర్శించారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ హయత్‌నగర్ సర్కిల్ మహాసభను సోమవారం మన్సూరాబాద్ డివిజన్ పరిధి జడ్జెస్‌కాలనీ శివాజీ పార్కు కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. మహాసభకు ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా సీపీఎం కార్యదర్శి కడిగాల భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పగడాల యాదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు, రేషన్ కార్డులను ఇవ్వలేక పోయారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతోన్మోదాన్ని రెచ్చగొట్టి ప్రజలకు విడ దీయాలని చూస్తుందన్నారు. బీజేపీ మతతత్వ విధానాలను విడనాడకపోతే ప్రజలే తగినరీతిలో బుద్ధి చెబుతారన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు తగ్గినప్పటికీ దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించకుండా యథావిధిగా కొనసాగిస్తున్నారని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ప్రజల్లోకి తీసుకెళ్లామన్నారు. మహాసభ సందర్భంగా హయత్‌నగర్ సర్కిల్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సర్కిల్ కార్యదర్శిగా కీసరి నర్సిరెడ్డి, కమిటీ సభ్యులుగా కృష్ణయ్య, మల్లేశం, భాస్కర్, తిరుమల సంధ్య, కొత్త గణేశ్‌గౌడ్, కృష్ణారెడ్డి, జక్కిడి అనిల్‌రెడ్డి, కనకయ్య నియమితులయ్యారు.

నేడు కమిషనర్ కార్యాలయం ముట్టడి

కందుకూరు, డిసెంబర్ 9 : ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ కోరారు. సోమవారం మండల ఆశవర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో కందుకూరు, రాచులూరు, లేమూరు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా పని చేస్తున్న తమను వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని తెలిపారు. ఉద్యోగ భద్రత కల్పించి రూ. 18వేల వేతనం ఇవ్వాలని, రూ 50 లక్షల ఇన్సూరెన్స్ కల్పిస్తామని చెప్పిన హామీలను ప్రభుత్వం ఇప్పటి వరకు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా మంగళవారం కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. ఆశవర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆశవర్కర్లు పోచమ్మ, భాగ్యలక్ష్మి , అశ్విని, అండాలు , సరస్వతి పాల్గొన్నారు.

డాక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాల్‌రాజ్, ఆశవర్కర్లు

డ్రగ్స్ రహిత సమాజానికి కృషి చేయాలి

పోస్టర్‌ను విడుదల చేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేశ్‌బాబు

హయత్‌నగర్, డిసెంబర్ 9: డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేశ్ బాబు అన్నారు. సోమవారం తెలంగాణ ప్రభుత్వ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆదేశాల మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కోసం యాంటీ నార్కోటిక్స్ బ్యూరో రూపొందించిన పోస్టర్లను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేశ్ బాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా అవగాహనతో జాగ్రత్తగా ఉండాలని, రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడానికి అధ్యాపకులు, విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ నరసింహ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ మధు, యూజీసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఇందిర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ యాదగిరి రెడ్డి, డాక్టర్ శారదాదేవి, ఎన్సీసీ ఆఫీసర్ డాక్టర్ యాదయ్య, ఫిజికల్ డైరెక్టర్ అనిత, లైబ్రేరియన్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



బదిలీపై వెళ్లలేక..చార్జ్ ఇవ్వలేక

- మలక్‌పేట జీహెచ్ఎంసీ సర్కిల్‌లో కుర్చీ కోసం కొట్లాట
- ఒకే కార్యాయలంలో ఇద్దరు అధికారుల డ్యూటీలు

జీహెచ్ఎంసీ మలక్‌పేట సర్కిల్–6 కార్యాలయం

సైదాబాద్, డిసెంబర్ 9 : జీహెచ్ఎంసీ మలక్‌పేట సర్కిల్–6లో ఏఎంహెచ్‌వో (అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్) కుర్చీ కోసం ఇద్దరు అధికారుల కుర్చీలాట జోరుగా కొనసాగుతుంది. ఒక అధికారి బదిలీ కాగా, ఆ స్థానంలో వచ్చిన మరో అధికారి బదిలీపై వచ్చారు. కొత్తగా వచ్చిన వారికి చార్జ్ డ్యూటీ ఇవ్వకుండా, రిలీవ్ కావాల్సిన వారు వెళ్లకుండా ఇక్కడే తిష్టవేసి తమ కుర్చీ దక్కించుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నారు. ఇద్దరు తమ కుర్చీ కోసం ఎవరి ప్రయత్నాలు వారు జోరుగా చేసుకుంటున్నారు. బదిలీ అయిన అధికారి మరోప్రాంతానికి వెళ్లడానికి ఇష్టంలేక...ఉన్న సీటులోనే నెల రోజులకు పైగా ఇక్కడే డ్యూటీ చేస్తున్నారు. కొత్తగా పోస్టింగ్‌తో వచ్చిన అధికారికి బాధ్యతలు అప్పగించకపోవటంతో ఆయన కూడా బాధ్యతల అప్పగింత కోసం నిరీక్షిస్తున్నాడు. బదిలీల సమయంలో పాటించాల్సి బాధ్యతలు ఉన్నతాధికారులు అనుసరించాల్సిన నిబంధనలను వారు విస్మరించటంతో ఇద్దరు అధికారులు పోటీ పడుతున్న వైనం నెల కొంది. జీహెచ్ఎంసీ మలక్‌పేట సర్కిల్–6 ఏఎంహెచ్‌వోగా డాక్టర్ అనురాధ నాలుగు నెలలుగా పనిచేస్తున్నారు. ఆమెను నవంబర్ 7వ తేదీన ఫలక్‌నామా ప్రాంతానికి బదిలీ చేసి, ఆమె స్థానంలో నూతన పోస్టింగ్‌గా రుద్ర శ్రీనివాస్‌ను నియమిస్తూ జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఏఎంహెచ్‌వోగా పనిచేస్తున్న అనురాధ రిలీవ్ అయి తన స్థానంలో రుద్ర శ్రీనివాస్‌కు బాధ్యతలు అప్పగించాలి. కానీ అలా చేయకుండా ఆమె ఇక్కడే డ్యూటీ కొనసాగిస్తూ, రుద్ర శ్రీనివాస్‌కు బాధ్యతలు అప్పగించకుండా ఇద్దరు ఒకే కార్యాలయంలో పని చేస్తున్నారు. బదిలీని రద్దు చేయించుకోవాలనే పట్టుదలతో ఒకరు...పోస్టింగ్ ఇచ్చిన స్థానంలో డ్యూటీ చేయడానికి మరో అధికారి సిద్ధంగా ఉండటంతో ఇద్దరు అధికారుల మధ్య కుర్చీ కోసం తీవ్రస్థాయిలో పోటీ కొనసాగుతుంది.

ఉన్నతాధికారుల తాత్సారం...

ఇద్దరు అధికారులు మధ్య కుర్చీ కోసం పడుతున్న పోటీని నివారించాల్సిన జీహెచ్ఎంసీ సౌత్‌జోన్ జోనల్ కమిషనర్, మలక్‌పేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎటువంటి చర్యలు తీసుకోవటం లేదు. ఒకే డ్యూటీకి ఇద్దరు అధికారులు జీతం పొందటంపై ఉద్యోగులు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. బదిలీ అయిన వారిని రిలీవ్ చేసి, కొత్తగా వచ్చిన వారికి డ్యూటీ చార్జ్ ఇప్పించాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవటం పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు ప్రకారం అనుసరించాల్సిన అధికారులు తమ పట్టనట్లుగా ఉదాసీనంగా వ్యవహరించటంతోనే ఇటువంటి సమస్యలు వస్తున్నాయని కిందిస్థాయి ఉద్యోగులు గుస గుసలాడుతున్నారు. ఈ విషయంపై మలక్‌పేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జయంత్‌ను సంప్రదించగా ఏఎంహెచ్‌వో బదిలీ రిలీవ్ అంశాన్ని సౌత్‌జోన్ జోనల్ కార్యాయం నుంచి జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌కు రిపోర్ట్ పంపామని, అక్కడి నుంచి ఎటువంటి అదేశాలు అందలేదని, వారి సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నాణ్యమైన ఆహారం అందించాలి

బీసీ బాలుర వసతిగృహంలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ జయశ్రీ

మలక్‌పేట, డిసెంబర్ 9: సంక్షేమ వసతిగృహాల్లో పురుగుల భోజనాలు పెడుతున్నారన్నా ఆరోపణల నేపథ్యంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం సైదాబాద్ తహసీల్దార్ జయశ్రీ మూసారాంబాగ్‌లోని వీరముష్టి సంఘ భవనంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతిగృహం, ప్రభుత్వ బీసీ బాలుర వసతిగృహం ఓల్డ్ అంబర్‌పేట హాస్టళ్లలో తనిఖీలు నిర్వహించారు. వంటగది, తాగునీటి ప్యూరిఫైడ్ ప్లాంట్, ఆహార పదార్థాలను(బియ్యం, కూరగాయలు, మసాలాలు) తనిఖీ చేసి పరిశీలించిన ఆమె అక్కడే విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యత, రుచిని కూడా పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు మూడు హాస్టళ్లలో తనిఖీలు నిర్వహించటం జరిగిందని, బియ్యం నాణ్యతగ్గా లేవని, వంటగదిలో శుభ్రత లోపించిందని, మెయింటెనెన్స్, పరిశుభ్రత సరిగ్గా లేదని, విద్యార్థులకు గుడ్లు కూడా సరిగ్గా పెట్టడం లేదనే విషయాలు తన దృష్టికి వచ్చాయని ఆమె తెలిపారు. అయితే ఒక్కో హాస్టల్‌ను రెండుసార్లు తనిఖీ చేయటం జరిగిందని, లోపాలను ఎత్తిచూపి ఆగ్రహం వ్యక్తం చేశామని, రెండోసారి తనిఖీల్లో కొంత మార్పు కనిపించిందని ఆమె తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, ఏ విషయాల్లో లోటు ఉండరాదని కలెక్టర్ ఆదేశించారని ఆమె తెలిపారు.

ప్రణవశక్తి యూట్యూబ్ చానల్‌పై ఫిర్యాదు

ఎల్బీనగర్, డిసెంబర్ 9: మత ఘర్షణలను ప్రేరేపిస్తూ భక్తుల మనోభావాలకు విఘాతం కల్గిస్తున్న ప్రణవశక్తి యూట్యూబ్ చానల్‌ను రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శ్రీ షిర్డీ సాయిబాబా సంస్థాన్ ట్రస్టు డిమాండ్ చేసింది. ఈ మేరకు దిల్‌సుఖ్‌నగర్ శ్రీ షిర్డీసాయిబాబా సంస్థాన్ ట్రస్టు చైర్మన్ బీవీ శ్యామ్‌కుమార్, ఆర్థిక కార్యదర్శి ఊర నర్సింహ గుప్తా మాట్లాడుతూ భక్తులు అత్యంత పవిత్రంగా కొలిచే షిర్డీసాయిబాబాను అవమానిస్తూ అసత్య ప్రచారం చేస్తున్న ప్రణవశక్తి యూట్యూబ్ చానల్ దుష్ప్రచారాలను తీవ్రంగా ఖండించారు. 1995 నుంచి షిర్డీలో జరుగుతున్న అన్ని కార్యక్రమాలను దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా దేవాలయంలో నిర్వహిస్తూ బాబా వారి తత్వ బోధనలు, లీలలను ప్రచారం చేస్తున్నామన్నారు. ఇలాంటి ఆలయంలో తమ అనుమతి లేకుండా శ్రీనివాస్ అనే వ్యక్తి వీడియోలు తీసి సర్వమత చిహ్నాన్ని , భగవంతుడి సంస్థను అవమానిస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని అన్నారు. సాయిబాబాపై దుష్ప్రచారాలను చేస్తూ భిన్న మతస్తుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా శతవిధాలుగా పనిచేస్తున్నారని విమర్శించారు. ఈ విషయంపై ట్రస్టు ఆధ్వర్యంలో రాచకొండ ఏసీపీకి, డీసీపీకి ఫిర్యాదు చేశామన్నారు. ప్రణవశక్తి యూట్యూబ్ చానల్‌ను వెంటనే రద్దు చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

దివ్యాంగులు పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

కీసర, డిసెంబర్ 9: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ప్రాథమిక హరిజనవాడలోని భవిత సెంటర్‌లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి శశిధర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో శశిధర్ మాట్లాడుతూ దివ్యాంగుల పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జ్యోత్స్న, భవిత సెంటర్ ఐఈఆర్‌పీ గ్రేసీ, మౌనిక పాల్గొన్నారు.

అవినీతిని అంతం చేయాలి

కార్యక్రమంలో పాల్గొన్న కవులతో వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైఎస్ఆర్ మూర్తి

సైదాబాద్, డిసెంబర్ 9 : వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్, హ్యాపీ ఫ్రెండ్స్ సర్కిల్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో సైదాబాద్ లక్ష్మీనగర్ కాలనీలోని శ్రీవేంకటేశ్వరాలయం ఆవరణలో సోమవారం అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని పుర్కరించుకొని ఏర్పాటు చేసిన అవినీతి సమాధి చేద్దాం అనే అంశంపై నిర్వహించిన కవి సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైఎస్ఆర్ మూర్తి మాట్లాడుతూ నేటి సమాజంలో ఒక వ్యక్తి అక్రమ లాభం కోసం అవినీతికి పాల్పడుతున్నాడని, స్వార్థ ప్రయోజనాలను పొందేందుకు అధికారాన్ని దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని అన్నారు. నిజాయితీగా పనిచేస్తూ ఏ రకమైన అవినీతి అయిన పూర్తిగా సమాధి చేయడానికి వ్యక్తులు, సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశంలో ఉన్న వనరులను కాపాడుకోవడానికి, ప్రపంచ దేశాలకు మన దేశం ఉన్నతంగా ఎదగడానికి ప్రతి ఒక్కరూ నిజాయితీగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో పలువురు కవులు సుమిత్ర, కోవెల, తుమ్మ జనార్దన్, టీ.ఆర్. రేవతి, ఉదయలక్ష్మి, అన్నపూర్ణ, రాజు, అనంత రామకృష్ణ శర్మ, ప్రసాద్, సుబ్బలక్ష్మి, మంజుల, సుభద్రదేవి పాల్గొని అవినీతి, అధికార దుర్వినియోగం, అక్రమాలపై తమ కవితలను పాటలు వినిపించారు. ఔత్సాహిక నరక్తిమణులు కుమారి పూజిత, సహస్ర, క్రుష తమ కూచిపూడి నృత్యాలతో సభికులను అలంకరించారు. ఈ కార్యక్రమంలో కామేశ్వరి, శ్రావ్య మృదుల, రామగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

హయత్‌నగర్, డిసెంబర్ 9 : ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హయత్‌నగర్ డివిజన్‌లోని కట్ట మైసమ్మ కాలనీలో ఐనల యాకయ్య కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. ఆయన మేస్త్రీ పనులు చేస్తుంటాడు. రోజూ మాదిరిగానే ఈ నెల 5న ఇంట్లో నుంచి మేస్త్రీ పనికి వెళ్లిన యాకయ్య తిరిగి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు అతడి ఆచూకీ కోసం చుట్టు పక్కల, బంధువుల వద్ద వెతికినా దొరకలేదు. భార్య రమాదేవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పరిపాలనాపరమైన పదవుల నియామకం

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 9: ఓయూలో పలు పరిపాలనా పరమైన పదవుల నియామకాన్ని చేపట్టారు. ఓయూ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ప్రొఫెసర్ లింగప్ప, సెంటర్ ఫర్ మైక్రోబియల్ అండ్ ఫర్మంటేషన్ టెక్నాలజీ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ భీమా, జాయింట్ డైరెక్టర్‌గా డాక్టర్ హమీదాబీ, సెంటర్ ఫర్ బయోడైవర్సిటీ అండ్ కన్జర్వేషన్ స్టడీస్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ శ్రీనివాసులు, జాయింట్ డైరెక్టర్‌గా డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, సెంటర్ ఫర్ ప్రోడక్ట్ డిజైన్ డెవలప్‌మెంట్ అండ్ అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ శివరామకృష్ణ, సెంటర్ ఫర్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ పీవీ సుధ, సైబర్ సెక్యూరిటీ అండ్ సైబర్ లా డైరెక్టర్‌గా ప్రొఫెసర్ శ్యామల, రూసా 2.0 కోఆర్డినేటర్‌గా డాక్టర్ అనుపమ, సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ డైరెక్టర్‌గా డాక్టర్ రామ్ షెఫర్డ్ నియమితులయ్యారు. ఈ మేరకు వారికి ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం.కుమార్ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

09ఓయూ2: ప్రొఫెసర్ లింగప్పకు నియామక పత్రం అందజేస్తున్న ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం.కుమార్

వివిధ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈడీ రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్, ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (ఎంఆర్/ఐడీ) మొదటి, రెండు, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈనెల 18 నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

కందుకూరు, డిసెంబర్ 9 : మండల పరిధిలోని నేదునూరులో అయ్యప్ప పడిపూజను ఘనంగా నిర్వహించారు. ఎగిరిశెట్టి యాదయ్య 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముకుంద గురుస్వామి, రామశర్మల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున స్వాములు పాల్గొని ఆటపాటలతో గడిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కాసుల రామక్రిష్ణారెడ్డి, సాద మల్లారెడ్డి, సన్నిధాన స్వాములు, కళ్లెం జంగారెడ్డి, రమేశ్ గౌడ్, రాకేశ్‌గౌడ్, రాములు, యాదగిరి,గణేశ్, రాములు గౌడ్, మల్లేశ్ యాదవ్, శేఖర్, దామోదర్, మల్లేశ్, యాదిశ్, జైపాల్ రెడ్డి, కిశోర్, ప్రవీణ్, మహేశ్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్, నర్సింహారెడ్డి పాల్గొ